నాటకురంజి - రూపకం

కానరటే పెంచరటే - కటకటా బిడ్డలను
నేనూ మీవలెనే కంటి - నెయ్యమైన బిడ్డని

బాయట పారేసిన - పాలు వెన్నలను
చేయి పెట్టకుందురా - చిన్నబిడ్డలు
మీయిండ్ల జతనాలు - మీరు చేసినకొనక
పాయక దూరేరేల - ప్రతిలేని బిడ్డని

మూసిన కాగులనే యీ - ముంగిట పెరుగులూ
ఆసపడకుందురా - ఆడే బిడ్డలు
ఓసరించి మోసపోక - ఉండలేక మీరు
చేసేరింతేసి దూరు - చెప్పరాని బిడ్డని

చొక్కమైన కొప్పెరల - జున్నులూ చన్నులూ
చిక్కిన విడుతురా - చిన్నబిడ్డలు

నాటకురంజి - రూపకం

కానరటే పెంచరటే - కటకటా బిడ్డలను
నేనూ మీవలెనే కంటి - నెయ్యమైన బిడ్డని

బాయట పారేసిన - పాలు వెన్నలను
చేయి పెట్టకుందురా - చిన్నబిడ్డలు
మీయిండ్ల జతనాలు - మీరు చేసినకొనక
పాయక దూరేరేల - ప్రతిలేని బిడ్డని

మూసిన కాగులనే యీ - ముంగిట పెరుగులూ
ఆసపడకుందురా - ఆడే బిడ్డలు
ఓసరించి మోసపోక - ఉండలేక మీరు
చేసేరింతేసి దూరు - చెప్పరాని బిడ్డని

చొక్కమైన కొప్పెరల - జున్నులూ చన్నులూ
చిక్కిన విడుతురా - చిన్నబిడ్డలు
మిక్కిలి పూజలు చేసి - మెప్పించ తగదా
యెక్కువైన తిరువేంక - టేశుడైన బిడ్డని

మాతృవాత్సల్యం మహనీయమైంది. తమ పిల్లల అల్లరి చేష్టలను తల్లులు సమర్థి స్తూ ఉంటారు. తమ ముద్దు బిడ్డలపై నేరాలు ఎవరు చెప్పినా విని భరించలేరు. ఆ శిశు వ్యామోహ వివశయైన తల్లి సమర్థింపు. ఆ సమర్థింపులో సహజత్వం సర్వత్రా చక్కిలిగిం తలుపెట్టే సంకీర్తనమిది. గోపికలన్నారు యశోదతో-

ఓయమ్మ నీ కుమారుడు
మా యిండ్లను పాలు పెరుగు మననీడమ్మా
పోయెద మెచ్చటికైనను
మాయన్నల సురభులాన మంజులవాణీ !

యశోద అంటున్నది శ్రీకృష్ణుని దుండగాల గూర్చి విన్నవించవచ్చిన గోపస్త్రీలతో - అ మ్మలారా ఈ చిన్ని శిశువుపై యిన్ని నేరాలు చెప్తున్నారు. మీరు బిడ్డలను కనలేదా - పెం చలేదా? ఏమి చోద్యం; చిన్నపిల్లలు అల్లరి చెయ్యరా ? నేనూ మీ వలనే కన్నాను ఈ ము ద్దుల ముత్యాన్ని.

పాలు వెన్నలు బయట పడేస్తే చిన్నపిల్లలు చేతులు పెట్టకుండా ఉంటారా ? మీ యింట్లో ఏర్పాట్లు మీరు సరిగా చేసుకొనడంమాని అద్వితీయుడైన మా కృష్ణుని దుయ్యబడతారెందుకు ?

మూసిన ముంతల్లో పెరుగు ముంగిట - ముందర సాక్షాత్కరిస్తే ఆటలాడే పిల్లలకు ఆశ ఉండదా ? మీకు ఇలా అల్లరి చేయించుకోవడం అభిమతం. కావాలని కృష్ణుని అల్లరికి మీరే యేర్పాట్లు చేసి, అల్లరి - అల్లరి - అని అల్లరి చేస్తున్నారు అనిర్వచనీయుడైన నా చిన్నికృష్ణుని.

(చవులూరించే) గిన్నెలలో జున్నులూ, మాతృమూర్తుల చిక్కనై చక్కనైన రవికెలలో చన్నులూ చేజిక్కితే విడిచిపెట్టగలరా చిన్న పాపలు ? శ్రీవేంకటేశ్వరుడు తానే అయిన బిడ్డని మిక్కుటమైన పూజలు చేసి చొక్కింపజేయాలిగాని, నేరాలు చెప్పడమా ఆచరణీయం ? అంటున్న యశోదమ్మచేత మాతృత్వమోహ వాత్సల్యాల నుండి జగన్నేతృత్వ జిజ్ఞాసగల తత్వవేత్త భావానికి తనపలుకులచే హనుమత్సముద్ర లంఘనం చమత్కారంగా చేయించారు సంకీర్తనాచార్యులు.